వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 335 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూన్ 2025 | వెల : రూ 10/-




## జూలైలో పక్కాగా
# స్థానిక ఎన్నికలు?



### మంత్రుల సమావేశం కీలక నిర్ణయం

- ఎన్నికలను జరిపే విషయంలో మల్లగుల్లాలు
- సర్పంచ్ ఎన్నికలు ముంద ? ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలా? అనేది త్వరలో క్లారిటీ

**హైదరాబాద్**

ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న స్థానిక ఎన్నికలకు ఒక అడుగు ముందుకు పడింది. సోమవారం నిర్వహించిన మంత్రుల సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. జులైలో లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలా..? లేదా ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్ పెట్టి తర్వాత

-మిగతా 3 లో






## కాళేశ్వరంతో ఏమాత్రం
# ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బీజేపీ స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు


**హైదరాబాద్-16**

కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్

-మిగతా 3 లో

## నేటి నుంచే
# రైతు భరోసా అందచేత

### రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ



- ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు
- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్, జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్

-మిగతా 3 లో





# 'జన గణన'కు గెజిట్ నోటిఫికేషన్ విడుదల.

దేశంలో 15 ఏళ్ల తర్వాత జన గణనకు నోటిఫికేషన్ విడుదల చేసిన హోంశాఖ

**న్యూఢిల్లీ**

దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు ప్రక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్లయ్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి

-మిగతా 3 లో



# ట్రంప్‌ను అంతమొందించే కుట్ర

### ఇరాన్‌పై నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు

**జెరూసలెం జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇరాన్ చంపాలని చూస్తున్నదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్ టార్గెట్ ట్రంపేనని, ఆ దేశానికి ప్రథమ శత్రువు అమెరికా అధ్యక్షుడేనని చెప్పారు. అణు ఒప్పందాన్ని రద్దు చేసినందుకే ట్రంప్‌ను లేకుండా చేయాలని

-మిగతా 3 లో

# స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

### మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ అసహనం

**హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు.

-మిగతా 3 లో



## ఎన్ని కేసులు పెట్టిన
# భయపడేది లేదు



- ఇప్పటికే 14 కేసులు.. మరో 1400 కేసులు పెట్టుకో
- ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం
- నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్

**హైదరాబాద్-16 జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా … స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు.

-మిగతా 3 లో



## ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

- నేడు హైదరాబాద్‌లో మహాధర్నా
- హాజరు కానున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు


**హైదరాబాద్**

ఆపరేషన్ కగార్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే ఆపాలనీ, కాల్పుల విరమణను ప్రకటించాలనీ, మావోయిస్టుల తో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ శాంతి చర్చల కమిటీ, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని

-మిగతా 3 లో

## పులివెందుల రాజకీయం చేస్తే..
# తోక కట్ చేస్తా

- విశాఖపట్నంలో వైసీపీ నేతల భూములు కబ్జా
- ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**విశాఖపట్నం,జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

వైసీపీ నేతలు పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. విశాఖపట్నంలో వైసీపీ నేతలు భూములు కొట్టేశారని ఆరోపించారు. ఎవరైనా భూముల జోలికి వస్తే...వెన్నులో భయం వచ్చేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. గతజగన్

-మిగతా 3 లో

# ఐపీఎల్ ఫ్లడ్‌లైట్లను హ్యాక్ చేశాం..

## పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలపై ట్రోలింగ్



**న్యూఢిల్లీ జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్‌పై నెటిజన్లు మరోసారి ఆన్‌లైన్‌లో ట్రోల్స్ చేస్తున్నారు. ఐపీఎల్ ఫ్లడ్‌లైట్లను హ్యాక్ చేసినట్లు ఆయన ఇటీవల కామెంట్ చేశారు. పాకిస్థాన్ అసెంబ్లీలో మాట్లాడుతూ తమ దేశ సైబర్ యోధులు .. ఐపీఎల్‌లో ఫ్లడ్‌లైట్లను ఆఫ్ చేసినట్లు చెప్పారు. ధర్మశాలలో మే 8వ తేదీన పంజాబ్, ఢిల్లీ మధ్య జరిగిన ఐపీఎల్‌లో మ్యాచ్‌లో ఫ్లడ్‌లైట్లు కాసేపు నిలిచిపోయాయి. సాంకేతిక కారణాల వల్ల ఫ్లడ్‌లైట్లకు విద్యుత్తు సరఫరా జరగలేదు. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన మరుసటి రోజు ఈ ఘటన జరిగింది. అయితే పాక్ రక్షణ మంత్రి బహుశా ఈ మ్యాచ్ గురించే ప్రస్తావన చేసి ఉంటారని అనుమానిస్తున్నారు.పాకిస్థానీ స్వదేశీ టెక్నాలజీతో ఫ్లడ్‌లైట్లను హ్యాక్ చేశామని, ఇది ఇండియాకు అర్థం కాదని, మన సైబర్ వారియర్లు ఇండియాపై అటాక్ చేసినట్లు పాక్ మంత్రి ఆసిఫ్ పేర్కొన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌ను ఆపేశారని, అలాగే ఇండియన్ డ్యామ్‌ల నుంచి నీళ్లను రిలీజ్ చేశారని, వాళ్ల విద్యుత్తు గ్రిడ్‌ను షట్‌డౌన్ చేసినట్లు మంత్రి ఆసిఫ్ చెప్పారు. ఈ సైబర్ దాడులన్నీ .. తమ సైబర్ యోధులు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 29 సెకన్ల ఆసిఫ్ వీడియోను ఎక్స్‌లో షేర్ చేశారు. దానిపై ట్రోలింగ్ జరుగుతోంది. కొందరు ఆన్‌లైన్ యూజర్లు ఆ మంత్రిపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. సైబర్ అంటే పాకిస్థాన్‌లో భిన్నమైన అర్థం, సిలబస్ ఉన్నట్లుగా ఉందని ఓ యూజర్ పేర్కొన్నాడు. వైఫైతో ఫ్లడ్‌లైట్లు నడవవని, మదరసాలో పాఠాలు చెప్పుకోండి అంటూ మరో వ్యక్తి కామెంట్ చేశాడు. ఫ్లడ్‌లైట్లను ఆపడం సైబర్ విజయంగా భావిస్తే, మా మూడేళ్ల మేనల్లుడు జూమ్ మీటింగ్‌లో ఉన్నప్పుడు వైఫై ఆపేసినట్లు చమత్కరించాడు.

# కర్ణాటకలో బైక్ ట్యాక్సీ సేవలు బంద్..

## ఎందుకంటే..!




**కర్ణాటక జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

కర్ణాటక రాష్ట్రంలో బైక్ ట్యాక్సీ సేవలు బంద్ అయ్యాయి. ఇటీవల కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఉబర్ , ఓలా , ర్యాపిడో సంస్థలు సోమవారం ఉదయం నుంచి సేవలను నిలిపివేశాయి. హైకోర్టు ఆదేశానుసారం తాము బైక్ ట్యాక్సీ సేవలను నిలిపివేశామని ర్యాపిడో పేర్కొంది. అయితే సేవలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని తెలిపింది.ఉబర్ బైక్ ట్యాక్సీ సేవలను మోటో కొరియర్ కింద మార్చగా, ఓలా తన యాప్‌లో బైక్ ట్యాక్సీ అనే ఆప్షన్‌ను పూర్తిగా తొలగించింది. కాగా మోటార్ వెహికల్ చట్టంలో బైక్ ట్యాక్సీ అనే ప్రస్తావన లేకపోవడంతో ఆ సేవలను నిలిపివేయాలంటూ కర్ణాటక హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు జూన్ 15 వరకు గడువు ఇచ్చింది. బైక్ ట్యాక్సీ కంపెనీలు ఈ ఆదేశాలను డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా సింగిల్ బెంచ్ ఆదేశాలను సమర్థించింది. సోమవారం నుంచి బైక్ ట్యాక్సీ సేవలు నిలిపివేయాలని తాజాగా ఆదేశాలు జారీచేసింది. అదే సమయంలో జూన్ 20 లోగా ఈ అంశంపై స్పందన తెలియజేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 24కు వాయిదా వేసింది. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం బైక్ ట్యాక్సీ సేవలు నిలిచిపోయాయి. బైక్ ట్యాక్సీలపై నిషేధం వల్ల గిగ్‌వర్కర్ల జీవితాలు రోడ్డునపడతాయంటూ 'నమ్మ బైక్ ట్యాక్సీ అసోసియేషన్'.. సీఎం సిద్ధరామయ్య, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి లేఖలు రాసింది. దీనిపై జోక్యం చేసుకోవాలని కోరింది.

# ఇరాన్‌కు ట్రంపే నంబర్ వన్ శత్రువు

## - ఇజ్రాయెల్ ప్రధాని



**హైదరాబాద్ జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఇరాన్ చంపాలని చూస్తోందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అన్నారు. తమ అణు కార్యక్రమానికి ముప్పుగా ట్రంప్‌ను ఇరాన్ గుర్తించిందన్నారు. "ఇరాన్‌కు ట్రంపే నంబర్ వన్ శత్రువు. ట్రంప్ నిర్ణయాత్మక నాయకుడు. ఇరాన్‌తో జరిగిన నకిలీ అణు ఒప్పందాన్ని ఆయన రద్దుచేశారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదు. ఇజ్రాయెల్ తననే కాకుండా ప్రపంచాన్ని కూడా రక్షిస్తోంది. ఇజ్రాయెల్ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలా వరకు వెనక్కి నెట్టాయి" అని నెతన్యాహు అన్నారు.

# ఇజ్రాయెల్‌పై అణుదాడి హామీ ఇవ్వలేదు

## ఇరాన్ ప్రకటనను ఖండించిన పాకిస్థాన్




**న్యూఢిల్లీ జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు.రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టిపారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. 'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి మామీ ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు. కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే అమెరికా, రష్యా, ఫ్రాన్స్, భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

# ప్రధాని మోదీకి అరుదైన గౌరవం..


## అత్యున్నత పురస్కారంతో సత్కరించిన సైప్రస్



**న్యూఢిల్లీ జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రస్తుతం ప్రధాని సైప్రస్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీకి అరుదైన గౌరవం లభించింది. ఆ దేశ అత్యున్నత పురస్కారంతో మోదీని అకడి ప్రభుత్వం సత్కరించింది. సైప్రస్ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్'ని ప్రధాని అందుకున్నారు. ఈ అవార్డుతో తనను సత్కరించినందుకు సైప్రస్ ప్రభుత్వానికి ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు.ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని సైప్రస్ వెళ్లారు. జూన్ 15, 16 తేదీల్లో ప్రధాని అక్కడ పర్యటించనున్నారు. కాగా గడిచిన రెండు దశాబ్దాల్లో భారత ప్రధాని సైప్రస్ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. సైప్రస్ పర్యటన అనంతరం ప్రధాని కెనడాలో జరుగుతున్న జీ7 సదస్సుకు హాజరుకానున్నారు. అనంతరం క్రొయేషియాలో కూడా పర్యటించనున్నారు.

# 370 బాలిస్టిక్ మిస్సైళ్లు.. వందలాది డ్రోన్లతో ఇరాన్ అటాక్



**టెల్ అవివ్ జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఘర్షణలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. అయితే ఇరాన్ తన ప్రతిదాడిలో భాగంగా ఇప్పటి వరకు 370 బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించింది. దీంతో పాటు వందలాది సంఖ్యలో డ్రోన్లను ఇజ్రాయిల్ మీదకు వదినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి కార్యాలయం కూడా ధ్రువీకరించింది. సోమవారం ఉదయం వరకు ఇజ్రాయిల్‌లో 24 మంది మరణించారు. మరో 592 మంది గాయపడ్డారు. వీరిలో పది మంది పరిస్థితి విషమంగా ఉన్నది. ఇరాన్ ప్రయోగించిన ప్రొజెక్టైల్స్.. ఇజ్రాయిల్‌లోని 30 ప్రాంతాలను ధ్వంసం చేశాయి. అయితే శుక్రవారం నుంచి జరుగుతున్న దాడుల్లో.. ఇజ్రాయిల్ అటాక్ వల్ల ఇరాన్‌లో 224 మంది మరణించారు.ఇరాన్‌కు చెందిన మిలిటరీ చీఫ్‌లను ఇజ్రాయిల్ టార్గెట్ చేసి హతమార్చిన విషయం తెలిసిందే. అయితే ఇరాన్ సుప్రీం నేత అయాతొల్లా అలీ ఖమేనీ హత్యకు కూడా ఇజ్రాయిల్ ప్లాన్ చేసినట్లు తెలిసింది. కానీ ఆ ప్లాన్‌ను విరమించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇజ్రాయిల్‌పై వత్తిడి తెచ్చినట్లు భావిస్తున్నారు. ఖమేనీని హతమార్చే ప్లాన్ తమకు లేదని కూడా ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతాన్యహూ తెలిపారు. టెహ్రాన్‌కు మిస్సైల్ లాంచర్లు తీసుకెళ్తున్న ట్రక్కులపై దాడి చేసినట్లు ఇజ్రాయిల్ డిఫెన్స్ దళం పేర్కొన్నది. దీనికి సంబంధించిన ఫూటేజ్‌ను రిలీజ్ చేసింది. ఆయుధాలను తీసుకెళ్తున్న అనేక ట్రక్కులను గుర్తించి .. ఇజ్రాయిల్ వైమానిక దళం వాటిపై అటాక్ చేసింది. సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ లాంచర్లతో పాటు ఇతర ఆయుధాలు ఆ ట్రక్కుల్లో ఉన్నాయి.

# కిరాయి కోసం కాదు..స్నేహం కోసమే రాజారఘువంశీని హత్య చేశాం

## హనీమూన్ హత్యపై నిందితులు

**మేఘాలయ జూన్ 16 ప్రజా స్వేచ్ఛ**

మేఘాలయ లో హనీమూన్ మర్డర్ పై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. షిల్లాంగ్ లోని ఓ పోలీస్‌స్టేషన్‌లో నిందితులు ఐదుగురిని పోలీసులు విచారిస్తున్నారు. ఈ విచారణలో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే.. రాజా హత్య తర్వాత నిందితులు మరో మహిళను హత్య చేయాలనుకున్న విషయాన్ని, పెళ్లికి మూడు నెలల ముందే రాజా హత్యకు కుట్ర జరిగిన విషయాన్ని రాబట్టారు.తాజా రాజాది కిరాయి హంతకులు చేసిన హత్య కాదని పోలీసులు తేల్చారు. తాము కిరాయి కోసం హత్య చేయలేదని, రాజ్‌కుశ్వాహాతో స్నేహం కోసమే రాజారఘువంశీని హత్య చేశామని పోలీసుల విచారణలో నిందితులు విశాల్, ఆకాశ్, ఆనంద్ వెల్లడించారు. కాగా మధ్యప్రదేశ్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్‌ల వివాహం మే 11న జరిగింది.



అప్పటికే భర్త హత్యకు కుట్రచేసిన సోనమ్.. ప్లాన్ ప్రకారం రాజాను హనీమూన్‌కు ఒప్పించింది. మే 20న సోనమ్ దంపతులు హనీమూన్‌కు బయలుదేరారు. ముందుగా గువాహటిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకుని అక్కడి నుంచి మేఘాలయకు చేరుకున్నారు. అక్కడ రెండు రోజులపాటు పలు ప్రాంతాలను సందర్శించారు. మే 23న ప్లాన్ ప్రకారం విశాల్, ఆకాశ్, ఆనంద్‌లు రాజాను హత్యచేశారు. ఆ తర్వాత ముగ్గురు హంతకులు, సోనమ్ కలిసి రాజా మృతదేహాన్ని లోయలో పడేశారు. అనంతరం వేర్వేరు మార్గాల్లో ఇండోర్‌కు వెళ్లారు. అయితే విశాల్, ఆనంద్, ఆకాశ్‌లు రాజా రఘువంశీ హత్య కోసం రూ.20 లక్షలకు బేరం మాట్లాడుకున్నారని ప్రచారం జరిగింది. సోనమ్, ఆమె ప్రియుడు రాజ్‌కుశ్వాహ ఆ ముగ్గురికి రూ.20 లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్నారని వార్తలు వచ్చాయి. అయితే అది కిరాయి హత్య కాదని తాజాగా పోలీసుల విచారణలో తేలింది. రాజ్‌కుశ్వాహాతో స్నేహం కోసమే అతడి ముగ్గురు మిత్రులు అతడు చెప్పినట్లు హత్యకు పాల్పడ్డారని వెల్లడైంది.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# జూలై లో పక్కాగా స్థానిక ఎన్నికలు ?

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలా..? అన్నదానిపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇవాళ కీలక అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా రైతుభరోసా, స్థానిక సంస్థల ఎన్నికలపైనే డిస్కషన్ జరిగింది. సమావేశంలో స్థానిక ఎన్నికలపై కీలక నిర్ణయం వెలువడనుందని అంతా భావించారు. అనుకున్నట్టుగానే నిర్ణయం వెలువడినా ఏ ఎన్నికలు ముందుగా నిర్వహిస్తారనేది కేబినెట్ సమావేశంలోనే తేల్చే అవకాశం ఉంది. ఎన్నికల సన్నద్ధతను సీఈవో కు తెలియజేస్తే రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేస్తుంది. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగుతాయి. ఎంపీటీసీలను, జెడ్పీటీసీలను ఓటర్లు ఎన్నుకుంటారు. ఎన్నికైన ఎంపీటీసీలు మండల పరిషత్ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అలాగే జెడ్పీటీసీలు జిల్లా పరిషత్ చైర్మన్ ను ఎన్నుకుంటారు. పంచాయతీ ఎన్నికల విషయానికి వస్తే.. ఓటర్లు వార్డు సభ్యులకు, సర్పంచ్ కు నేరుగా ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఇండిపెండెంట్ గుర్తులపైనే ఎన్నికలు జరుగుతాయి. వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ను ఎన్నుకుంటారు. దీంతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కనుంది.

# నేటి నుంచే రైతు భరోసా అందచేత

(మొదటి పేజీ తరువాయి)

కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు.

# 'జన గణన'కు గెజిట్ నోటిఫికేషన్ విడుదల.

(మొదటి పేజీ తరువాయి)

2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్టాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే 'కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేయనున్నాం. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.

# ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా-ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేదు' మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే.. ౯÷ల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్. మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రోటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేదు' అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు.

# ట్రంప్ ను అంతమొందించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ భావిస్తున్నదని ఆరోపించారు. 2024లో రెండుసార్లు ఆయనను అంతమొందిం చడానికి ఇరాన్ ప్రయత్నించిందన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ పరస్పర దాడుల నేపథ్యంలో నెతన్యాహూ మాట్లాడుతూ.. ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తున్నది. ఆయనే ఇరాన్‌కు నంబర్‌వన్ శత్రువు. ట్రంప్ నిర్ణయాత్మక నాయకుడు. బలహీనమైన రీతిలో బేరసారాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ఇష్టపడరు. ప్రత్యర్థికి లొంగిపోరు. గతంలో జరిగిన నకిలీ అణుఒప్పందాన్ని రద్దుచేసి.. ఖాసిమ్ సులేమానీని మట్టుబెట్టారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదని చాలా స్పష్టంగా చెప్పారు. అంటే వారు యురేనియంను శుద్ధి చేయకూడదు. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన శత్రువుగా మారారు. అందుకే ఆయనను చంపాలని చూస్తున్నదని చెప్పారు. ఇజ్రాయెల్‌ను నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఇరాన్ అణు కార్యక్రమాలు చేపడుతున్నదని నెతన్యాహూ అన్నారు. తమ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలావరకు వెనక్కి నెట్టాయని చెప్పారు. ప్రపంచ దేశాలన్నింటికీ ఇరాన్ పెనుముప్పుగా మారుతున్నదని వెల్లడించారు. అందుకే, దాడులు చేయడం తప్ప తమకు మరో అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ముప్పును సమూలంగా తొలగించేంతవరకు తమ పోరాటం ఆగదని, ఇజ్రాయెల్ తనను తానే కాకుండా ప్రపంచాన్ని కూడా రక్షిస్తున్నదని చెప్పారు. కాగా, తమ దాడుల్లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ కజేమీ, ఆయన డిప్యూటీ జనరల్ హసన్ మహాకిక్ చనిపోయారని నెతన్యాహూ వెల్లడించారు. ఐఆర్‌జీసీ నిఘా విభాగానికి చెందిన మరో కీలక అధికారిని కూడా మట్టుబెట్టినట్లు తెలిపారు. ఐడీఎఫ్ వైమానిక దాడుల్లో ఇప్పటికే రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి కూడా మరణించిన విషయం తెలిసిందే.

# పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు.వైసీపీ నేతల మాటలను విశాఖ వాసులు నమ్మలేదని..మొన్నటి ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీనిని ఘోరంగా ఓడించారని చెప్పారు. విశాఖకు కూటమి ప్రభుత్వం రుణపడి ఉందని...ఎంత చేసిన తక్కువే అనిపిస్తోందని అన్నారు. ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. రాష్ట్రం అంతా ఒక ఎత్తు...విశాఖ ఒక ఎత్తు అని తెలిపారు. తాను మెచ్చిన నగరం విశాఖ...మంచి వాళ్లు ఎక్కువగా ఉన్న నగరం విశాఖ అని అభివర్ణించారు. ఒక కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. ఎత్తిన జెండా దించకుండా..ఎంతోమంది కార్యకర్తలు మనకు ఉన్నారని ప్రశంసించారు. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం..కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తానని అన్నారు. టీడీపీ కార్యకర్తలు చాలా పవర్ ఫుల్‌గా ఉంటారని చెప్పారు. కార్యకర్తలకు అలక వస్తే.. కాడి వదిలేస్తారు..కానీ ఏ పార్టీలోకి వెళ్లరని కొనియాడారు. ఇక పార్టీ కార్యకర్తలు అలిగే పరిస్థితిని తాను ఎప్పుడూ రానివ్వనని మాటిచ్చారు. ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం..మనం మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారని.. దీంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలు అందరూ సమీక్షకు వచ్చారని అన్నారు. తెలంగాణలో తలసరి ఆదాయం ఎక్కువగా రావడానికి కారణం టీడీపీనేనని తెలిపారు.భోగాపురం ఎయిర్‌పోర్టు రెడీ అవుతోందని..త్వరలోనే విశాఖలో మెట్రో వస్తుందని ప్రకటించారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో మహాధర్నా జరగనుంది. మంగళవారం ఉదయం 11.30 గంటలకు ఈ ధర్నా ప్రారంభమవుతుంది. జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ జి హరగోపాల్, కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఈ ధర్నాలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి హరీశ్‌రావు, టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరామ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి కె నారాయణ, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు కెజి రామచందర్, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, ఆరెస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఎస్‌యూసీఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి, ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, వీసీకే నాయకులు జిలకర శ్రీనివాస్‌తోపాటు ఆప్ నాయకులు మాట్లాడతారు. వారిలో ప్రముఖ పత్రికా సంపాదకులు కె శ్రీనివాస్, కె రామచంద్రమూర్తి, సినీనటుడు ఆర్ నారాయణమూర్తి, ఆలిండియా నాయకులు ఎంఎఫ్ గోపీనాథ్, సీఎస్సీ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, అరుణోదయ నాయకులు విమలక్క, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తదితరులు హాజరై ప్రసంగిస్తారు.

# స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

## సంపాదకీయం

# ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మ్యూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మ్యూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగుతుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6–7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022–25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హోర్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హోర్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మ్యూజ్ జలసంధి మూసుకుపోతే..

ప్రత్యామ్నాయ మార్గాలు

వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్ముజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మ్యూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్–ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980–88 వరకు జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

# స్థానిక పోరుకు సై

**జూలై లో పక్కాగా స్థానిక ఎన్నికలు ?**
**-మంత్రుల సమావేశం కీలక నిర్ణయం**
**-ఎన్నికలను జరిపే విషయంలో మల్లగుల్లాలు**
**-సర్పంచ్ ఎన్నికలు ముందు ? ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలా? అనేది త్వరలో క్లారిటీ**

హైదరాబాద్ జూన్ 16 ప్రజా స్వేచ్ఛ

ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న స్థానిక ఎన్నికలకు ఒక అడుగు ముందుకు పడింది. సోమవారం నిర్వహించిన మంత్రుల సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. జులైలో లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలా..? లేదా ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్ పెట్టి తర్వాత పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలా..? అన్నదానిపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇవాళ కీలక అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా రైతుభరోసా, స్థానిక సంస్థల






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఎన్నికలపైనే డిస్కషన్ జరిగింది. సమావేశంలో స్థానిక ఎన్నికలపై కీలక నిర్ణయం వెలువడనుందని అంతా భావించారు. అనుకున్నట్టుగానే నిర్ణయం వెలువడినా ఏ ఎన్నికలు ముందుగా నిర్వహిస్తారనేది కేబినెట్ సమావేశంలోనే తేల్చే అవకాశం ఉంది. ఎన్నికల సన్నద్ధతను సీఈవో కు తెలియజేస్తే రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేస్తుంది. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగుతాయి. ఎంపీటీసీలను, జెడ్పీటీసీలను ఓటర్లు ఎన్నుకుంటారు. ఎన్నికైన ఎంపీటీసీలు మండల పరిషత్ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అలాగే జెడ్పీటీసీలు జిల్లా పరిషత్ చైర్మన్ ను ఎన్నుకుంటారు. పంచాయతీ ఎన్నికల విషయానికి వస్తే.. ఓటర్లు వార్డు సభ్యులకు, సర్పంచ్ కు నేరుగా ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఇండిపెండెంట్ గుర్తులపైనే ఎన్నికలు జరుగుతాయి. వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ను ఎన్నుకుంటారు. దీంతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కనుంది.

# ఈసారి తెలంగాణ ఎన్నికలు లోకసభ తో కలిపే

**2029లో నిర్వహించే యోచనలో కేంద్రం**
**-'ఒకే దేశం–ఒకే ఎన్నిక' విధానంలో భాగంగానే**
**-దేశవ్యాప్తంగా రెండు దఫాల్లో జమిలి ప్రక్రియ**
**-2029లో కొన్ని రాష్ట్రాలతో కలిపి లోక్‌సభ ఎన్నికలు**
**-2034 నాటికి మిగతా రాష్ట్రాలనూ కలిపి జమిలి**
**-129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై రాష్ట్రాలకు జేపీసీ**
**-రాజకీయ పార్టీలతోపాటు ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకుల అభిప్రాయాలనూ స్వీకరిస్తున్న కమిటీ**




హైదరాబాద్, జూన్ 16 ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు.. ఈసారి లోక్‌సభ ఎన్నికలతో కలిసి జమిలిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' విధానంలో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను 2029లో లోక్‌సభ ఎన్నికలతో పాటు నిర్వహించాలనే యోచనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉంది. ఐతే 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' విధానాన్ని దేశవ్యాప్తంగా ఒకే దశలో కాకుండా.. రెండు దశల్లో కొలిక్కి తేవాలని కేంద్రం భావిస్తోంది. అంటే.. దేశంలోని దాదాపు సగం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను 2029 లోక్‌సభ ఎన్నికలతోపాటు నిర్వహించాలని, అనంతరం 2034లో జరిగే సార్వత్రిక ఎన్నికల నాటికి మిగతా సగం రాష్ట్రాలకు కూడా కలిపి నిర్వహించాలని కేంద్రం యోచిస్తోంది. లోక్‌సభ ఎన్నికలతోపాటే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలనే దిశగా అడుగులు వేస్తున్న మోదీ సర్కారు.. ఈ పనిని రెండు దఫాలుగా సాకారం చేయడం సులభతరం అవుతుందని భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను తొలిదఫా జమిలిగా నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు రాష్ట్ర అసెంబ్లీకి చాలా దఫాలు పార్లమెంటుతో కలిపే ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక జరిగిన 2014 ఎన్నికలు కూడా జమిలిగానే నిర్వహించారు. అయితే ఆ తర్వాత 2018లో నాటి కేసీఆర్ ప్రభుత్వం లోక్‌సభతో కాకుండా సుమారు ఐదు నెలల ముందుగానే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది. 2023లోనూ అదే కొనసాగింది.

**రెండు దశల వ్యూహం ఎందుకంటే..**

ఒకే దేశం–ఒకే ఎన్నిక వ్యవహారం ఒకేసారి తేలేది కాదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు ఎన్నికలు గత ఏడాదే జరగగా.. వాటితోపాటు కేవలం నాలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింల అసెంబ్లీ ఎన్నికలు మాత్రమే జరిగాయి. మిగిలిన రాష్ట్రాలన్నింటిలోనూ ఎన్నికలు కొంత ముందు, లేదంటే కొంత వెనక జరిగాయి. కొన్ని రాష్ట్రాల్లోనైతే ఏకంగా మూడేళ్ల ముందు కూడా జరిగాయి. బిహార్, అసోం, గోవా, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, పాండిచ్చేరి, పంజాబ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల శాసనసభలకు 2021–2022లో ఎన్నికలు జరిగాయి. ఇక ఢిల్లీలో ఈ ఏడాదే ఎన్నికలు జరగగా, బిహార్‌లో వచ్చే



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

సెప్టెంబరు–అక్టోబరులో జరగనున్నాయి. అయితే 2024 పార్లమెంటు ఎన్నికలకు సుమారు ఏడాది ముందుగానీ, ఏడాది తర్వాతగానీ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రాలను ఒక క్యాటగిరీగా తీసుకోవాలని కేంద్రం యోస్తోంది. అంటే 2028, 2029లో ఎన్నికలు జరగాల్సి ఉన్న రాష్ట్రాలను తొలి విడతలో పరిగణనలోకి తీసుకోనున్నారు. 2028లో తెలంగాణతోపాటు మధ్యప్రదేశ్, కర్ణాటక, ఛత్తీసగఢ్, రాజస్థాన్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 2029లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, హరియాణ, జార?ండ్, మహారాష్ట్ర ఉన్నాయి. ఈ 16 రాష్ట్రాలకు 2029 పార్లమెంటు ఎన్నికలతో కలిపి జమిలి ఎన్నికలు నిర్వహించనున్నారు. మిగతా 15 రాష్ట్రాల్లో ఏవైనా ఈ పరిధిలోకి వచ్చే అవకాశాలున్నాయా? అన్నది కూడా పరిశీలిస్తారు. అలా లేని వాటన్నింటినీ.. 2034 నాటికి ఒకే దేశం–ఒకే ఎన్నిక పరిధిలోకి తేవాలని యోచిస్తున్నట్లు సమాచారం.

**పీఎస్‌యూలు, మాజీ న్యాయమూర్తుల అభిప్రాయాలు కూడా**

ఒకే దేశం–ఒకే ఎన్నికకు సంబంధించి 129వ రాజ్యాంగ సవరణ బిల్లును గత ఏడాది డిసెంబరులో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. పార్లమెంటు–అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడానికి సంబందించిన అంశాలను ఇందులో పొందుపరిచారు. అంతకుముందు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ.. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మాత్రమే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించాలని సిఫారసు చేసింది. పార్లమెంటు–అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన 100 రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. అయితే ప్రస్తుతానికి పార్లమెంటు–అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో అనే అంశంపైనే బిల్లును రూపొందించారు. తొలుత ఈ అంకాన్ని పూర్తిచేస్తే.. ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఏకకాలంలో అన్న అంకానికి తెరతీసే అవకాశాలున్నాయి. మరోవైపు 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై నియమించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కూడా ఆ అంశంపై అభిప్రాయ సేకరణకు అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. తొలుత ఈ కమిటీలో 31 మందిని నియమించగా.. ఆ తర్వాత కొన్ని చిన్న పార్టీలు?? తమకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని కోరాయి. ఇందుకు కేంద్రం అంగీకరించడంతో ఆ సంఖ్య 39కి పెరిగింది.

**రాష్ట్రాల్లో జేపీసీ పర్యటన..**

జాయింట్ పార్లమెంటరీ కమిటీలో బీజేపీ నుంచి అనురాగ్ ఠాకూర్, బాన్సురి స్వరాజ్, కె.లక్ష్మణ్, సీఎం రమేశ్ తదితరులుండగా.. కాంగ్రెస్ నుంచి ప్రియాంకాగాంధీ, మనీశ్ తివారీ, రణదీప్ సూర్జేవాలా, టీడీపీ నుంచి గంటి హరీశ్, జనసేన నుంచి వల్లభనేని బాలశౌరి, వైసీపీ నుంచి వైవీ సుబ్బారెడ్డి, దేశంలోని పలు ఇతర పార్టీల ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో పర్యటించింది. మహారాష్ట్ర, పంజాబ్, హరియాణ తదితర రాష్ట్రాల్లో కేవలం రాజకీయ పార్టీల అభిప్రాయాలే కాకుండా.. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకుల అభిప్రాయాలను కూడా తీసుకుంటోంది. అనేకసార్లు ఎన్నికలు రావడం వల్ల ఆయా సంస్థలు, బ్యాంకులకు ఏమైనా ఇబ్బందులున్నాయా? వాటి కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతుందా? అన్న విషయాలపైనా అభిప్రాయ సేకరణ చేస్తోంది. అదే సమయంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తుల అభిప్రాయాలు కూడా సేకరించినట్లు సమాచారం. ఇప్పటికే ఐదుగురు మాజీ సీజేలతో మాట్లాడామని, మరింతమంది అభిప్రాయాలు కూడా తీసుకుంటామని కె.లక్ష్మణ్ తెలిపారు.

# రైతే రాజు

-ఆ దిశగానే ప్రజాపాలన
-ఏడు రోజుల్లో రైతు భరోసా కింద రూ.9 వేల కోట్లు
-18 నెలల్లో రూ.లక్ష కోట్లు ఖర్చు చేశాం
-రైతుల వల్లే పేదలకు సన్నబియ్యం
-గత ప్రభుత్వం రైతులను మోసం చేసి.. ఇప్పుడు వీధినాటకాలు
-ఎవరెన్ని పన్నాగాలు పన్నినా మనదే ప్రభుత్వం : ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ 'రైతు నేస్తం'లో సీఎం రేవంత్ రెడ్డి
-పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు
-ఆర్థిక శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో రైతు భరోసా ప్రారంభం
-వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో సీఎం మాటామంతి

**రంగారెడ్డి...ప్రజా స్వేచ్ఛ..**
రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనీ, రాష్ట్ర ఆదాయానికి మూలం వ్యవసాయమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. పరిశ్రమలకు మాత్రమే సబ్సిడీ విధానంలో భూములు, రాయితీలు ఇవ్వడం కాదని.. వ్యవసాయ రంగంలో సబ్సిడీతో రైతులను ప్రోత్సహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. తమ ప్రభుత్వం 18 నెలల్లో రైతుల కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేందర్‌నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతు నేస్తం' కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతోపాటు సీఎస్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలోని 1600 రైతు వేదికల నుంచి సుమారు 6 లక్షల మంది రైతులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు సీఎంతో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించారు. రైతులతో మాట ముచ్చట అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ర్కైటు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరన్నారు. వార్డు మెంబర్ నుంచి ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యుల వరకూ రైతుల అండ ఉంటేనే గెలుపు సాధ్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రజాపాలనలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి రెండు దఫాలుగా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రుణమాఫీ పేరుతో ఓట్లు దండుకుని గద్దెనెక్కి రైతులను మోసం చేసిందన్నారు. ప్రజాపాలనలో రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వలేక.. వీధి నాటకాలతో బయలుదేరారని విమర్శించారు. పదేండ్ల పాలనలో నాటి ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చింది 'నెత్తిమీద అప్పు.. చేతిలో చిప్ప' అన్నారు. పదేండ్లలో చేసిన విధ్వంసం.. వందేండ్లు అయినా కోలుకోలేని పరిస్థితిలో ఉందన్నారు. సర్పంచ్‌లకు బిల్లులు, రిటైర్డ్ అయిన వారికి బెనిఫిట్స్, చివరికి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. దీన్ని చక్కబెట్టడానికి రోజుకు 18గంటలు పనిచేసినా సరిపోవడం లేదన్నారు. వరి సాగు చేస్తే ఉరే అని గత పాలకులు చెబితే.. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ప్రజా ప్రభుత్వం చెబుతోందన్నారు. పేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకు రైతులను సన్న వడ్లు పండించాలని ప్రోత్సహించామన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించి, రాష్ట్రంలో 60 శాతం పంట దిగుబడిని పెంచినట్టు తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లతోనే ఈ రోజు పేదలకు సన్నబియ్యం అందిస్తున్నట్టు స్పష్టం చేశారు. వరి పండించడంలో ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానాను దాటి తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు.

**బీఆర్ఎస్ చావు రాజకీయం చేస్తోంది**
పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలపై రూ.8 లక్షలా 20 వేల కోట్ల అప్పు మోపిపోయిందని సీఎం అన్నారు. అప్పుల కుప్పల నుంచి గట్టెక్కేందుకు తలపానం తోకకు వస్తోందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించేందుకే ఇక్కడికి వచ్చామన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించామన్నారు. ఈ విషయంపై ఏ గ్రామంలోనైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ప్రజల, రైతుల, నిరుద్యోగుల చావుల పునాదులపై అధికారంలోకి రావాలని ప్రతిపక్షం దురాలోచన చేస్తోందన్నారు. భార్యాభర్తలు మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ కల్పించామన్నారు. ప్రజలకు కావాల్సింది ఇదే కదా అని అన్నారు. ఎవరెన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. 'మీ పని చేసిపెట్టే బాధ్యత నాది.. మీరు వారి పని పట్టండి' అని సీఎం రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం వానాకాలం సీజన్ పంట సాగు పెట్టుబడి సాయంలో భాగంగా రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి సుల్తానీయ ఆధ్వర్యంలో సీఎం బటన్ నొక్కి రైతు భరోసాను ప్రారంభించారు. 7 రోజుల్లో రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ కానుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మార్కెటింగ్ కమిటీ చైర్మెన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-రైతులతో సీఎం మాటా ముచ్చట**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం నుంచి రానమ్మ, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి నుంచి రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడం నుంచి బాలు వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎంతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల చౌదరపల్లి గ్రామానికి చెందిన వెంకటరామయ్య దంపతులు నేరుగా సీఎంతో ముచ్చటించారు. వెంకటరామయ్య మాట్లాడుతూ.. 'మూడెకరాల్లో వ్యవసాయం చేస్తున్న సారూ. మాది కరువు ప్రాంతం.. 700 నుంచి 800 అడుగుల బోర్లు వేస్తే ఇంచు నీళ్లు వస్తాయి. కూర గాయలు పండిస్తున్నా.. ఎకరంలో ఆలుగడ్డ సాగుకు రూ.40 వేలు పెట్టు బడి పెడితే.. రూ. లక్ష ఆదాయం వచ్చింది. మాకు డ్రిప్ అవకాశం కల్పిం చండి.. కూలీ రేట్లు పెరిగినవి సారూ%ౌ% వ్యవసాయ పనిముట్లు ఇప్పిస్తే.. భార్యాభర్తలం కష్టపడుతాం సారూ.." అని సీఎంను కోరారు. దీనికి స్పందించిన సీఎం 'మీరు నేటి తరానికి ఆదర్శం కావాలి.. మీరు మాకందరికీ అర్థం అయ్యేలా స్పష్టంగా సూటిగా మాట్లాడారు.. మిమ్మల్ని చూసి నాతోపాటు.. మా మంత్రి వర్గం కూడా నేర్చుకోవాలి. మీలాంటి ఆదర్శవంతమైన రైతులను తయారు చేయడంలో మీరు కొంత బాధ్యత తీసుకోవాలి' అని ఆ రైతుకు సీఎం సూచించారు. 'మా తాతల కాలంలో పండించిన సజ్జలు, జొన్నలు, కొర్రలు, రాగులే.. ఇప్పుడు మిల్లేట్స్ పేరుతో కొనుగోలు చేస్తున్నారు. జొన్న రొట్టే తిని.. ఎవరి పని వారు చేసుకుంటే జిమ్ములెందుకని' విద్యార్థులనుద్దేశించి ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యలు చేశారు.

## రైతులకు మేలు కోసం భూభారతి రెవెన్యూ సదస్సులు భూ రికార్డులో తప్పులు సవరణ

-జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్
-కండ్లపల్లి గ్రామ భూభారతి సదస్సుల్లో విశేష స్పందన
-గిర్దావర్లు షేమ్ షోద్దీన్, భూమయ్య
-మిస్సింగ్ సర్వే నెంబర్,వారసత్వం పట్టా







**జగిత్యాల జిల్లా ,ప్రజా స్వేచ్ఛ**
మిస్సింగ్ సర్వే నెంబర్, వారసత్వం పట్టా, రికార్డులో తప్పులు సవరణ, తదితర భూ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న కొత్త చట్టం భూభారతి ద్వారా రైతులకు మేలు జరిగేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జగిత్యాల జిల్లా కండ్లపల్లి గ్రామములో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు.ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగకరంగా తయారయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్,గిర్దావర్లు భూమయ్య, షేమ్ షోద్దీన్,సీనియర్ సహాయకులు గంగారాం,జూనియర్ సహాయకులు నిరంజన్, శ్రీనివాస్, సుజాత,జయ, గంగరాజం, రాజేందర్, భాస్కర్, సల్మాన్ ఫాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న యూత్ అధ్యక్షులు యూత్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్



**టేక్మాల్ ,ప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ పరిధిలోని కుసంగి గ్రామంలో స్థానిక రైతు వేదికలో ప్రజా నేస్తం రైతు భరోసా సంబరాలు భాగంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర గౌడ్ మరియు మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, యూసుఫ్, కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

## రైతు నేస్తంలో రైతుల భాగస్వామ్యం



**జగిత్యాల, ప్రజా స్వేచ్ఛ...**
రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 1031 రైతువేదికలకు కనెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సంభాషిస్తూ, రైతు భరోసా నిధుల విడుదలకు శ్రీకారం చుట్టారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ వర్ష కొండ రైతువేదిక నుండి అనేక మంది రైతులు ఈ కార్యక్రమాన్ని ఆన్లైన్‌లో ప్రత్యక్షంగా వీక్షించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వ మద్దతు, రైతులకు ప్రభుత్వం ఇచ్చే భరోసాలాగా ఈ కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ రఘువరన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపీవో రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్, సాగర్, సాయికృప, రవళిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం సీట్లు కేటాయించాలి

-పాఠ్య పుస్తకాల అమ్మకాలను నిషేదించాలి
-ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు

**భువనగిరి,ప్రజా స్వేచ్ఛ**
విద్యా హక్కు చట్టం 2009లోని,సెక్షన్ 121C ప్రకారం,ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25శాతం సీట్లను కేటాంచాలి కేంద్రం రూపొందించిన, విద్యా హక్కు చట్టం,2009 అమల్లోకి వచ్చినప్పటికీ రాష్ట్రంలో ఇప్పటి,వరకు పూర్తి స్థాయిలో ఎందుకు అమలు చేయలేక పోతుందో, ప్రభుత్వం, ఆలోచిం చాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు అన్నారు. సోమవారంప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ను వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,విద్య హక్కు చట్టాన్ని అమలు చెయ్యక పోవడం,వల్ల ఎంతో మంది అర్హులైన పేద కుటుంబంలోని పిల్లలు, విద్యకు నోచుకోవడం లేదని అన్నారు,పేద విద్యార్థుల కు విద్య అనేది అందని ద్రాక్ష లాగా తయారైందని అన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని దోపిడి వ్యవస్థ ను అరి కట్టాలని,ప్రయివేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు టై బ్యాచ్ బెల్ట్,షూస్ ఇతర స్టేషనరి అమ్మడం నిషేదిం చాలని అన్నారు.అలాగే కాలం చెల్లిన, బస్సులను పాఠశాల లో నడపకుండ నిషేదించాలని అన్నారు.ధనార్జనే ధ్యేయం గా నడుస్తున్న పాఠశాలల పై ప్రభుత్వం,కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమం ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎండీ అసద్ తదితరులు పాల్గొన్నారు.



# మహా ధర్నాను జయప్రదం చెయ్యండి.

## తుమ్మలపల్లి గ్రామంలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు.

**కార్యక్రమంలో పాల్గొన్న మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముత్తా రావు.**



**కొనిజర్ల ,ప్రజా స్వేచ్ఛ...**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముత్తారావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని, పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని, యువతీ యువకుల కోసం ఉద్యోగమేల, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కల్పిస్తున్నారని, ఎప్పుడూ కూడా ఈ పేదల కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అందంగా ఉంటారని అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించటం చాలా సంతోషకరమైన విషయం అని మరోమారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యోహాను వెంకటేష్ ముత్తయ్య లక్ష్మణ్ వెంకన్న నాగేశ్వరరావు వెంకటనారాయణ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**ముఖ్యమంత్రి రైతు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**భువనగిరి,ప్రజా స్వేచ్ఛ...**
భువనగిరి పట్టణం లోని మాసుకుంట,రైతు వేదికలో రాష్ట్ర,వ్యాప్తంగా రైతు నేస్తం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గోన్న భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆర్డీఓ కృష్ణా రెడ్డి అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,రైతులు పాల్గోన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నుంచి రైతులు సంతోషంగా ఉన్నారని రైతులకు కావలసిన యూరియా, మరియు రైతుబంధు సకాలంలో విడుదల చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి కూడా రైతులకు ఏం చేయలేక పోయిందని,ఇప్పుడున్న రేవంత్ సర్కార్ అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని తెలిపారు అదే విధంగా రైతు భరోసా నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసారు.

## తెలంగాణ సాంస్కృతిక కళా జాతర పోస్టర్ ఆవిష్కరించిన -డా. మువ్వా రామారావు:



**మిర్యాలగూడ ,ప్రజా స్వేచ్ఛ...**
జూలై 5న మిర్యాలగూడలోని కళాభారతిలో నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక కళాజాతర పోస్టర్ ని సోమవారం స్థానిక మిర్యాలగూడలోని జ్యోతి హాస్పిటల్ నందు జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు కళా జాతర పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను బయటి ప్రపంచాని కి తెలియజేసిన ఘనత కళాకారులకే దక్కిందని జన విజ్ఞాన వేదిక కూడా కళాకారుల ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహించిందని గుర్తు చేశారు. తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ మాట్లాడుతూ జూలై 5న, మిర్యాలగూడలోని కళాభారతి లో నిర్వహించే కళా జాతరకు రాష్ట్రవ్యాప్తంగా కవులు కళాకారులు ఏపూరి సోమన్న, నలగొండ నరసన్న, దరువు అంజన్న, అనువోజు వెంకటేశం, మొదలగు కళాకారులు పెద్ద మొత్తంలో హాజరవుతారని తెలంగాణ జానపద కళలను రక్షించుకోవడంలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కళాజాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో,అంకె పాక కోటేష్, కందుకూరి సుదర్శన్, ఆదిమల్ల యల్లయ్య, నకిరేకంటి వేణు, నల్ల శ్రీనివాస్, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.

**-జి.అనురాధ అధ్యక్షతన జరిగిన శాంతి చర్చల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం.**
**-ఆకట్టుకున్న పికెఎం పరమేష్, క్రాంతి వెంకటాచారి ఆలపించిన విప్లవ గేయాలు**
**-పాల్గొన్న రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు.**



**జవహర్ నగర్ ,ప్రజా స్వేచ్ఛ...**
అడవుల్లోని ఖనిజ నిక్షేపాలను, వనరులను కార్పోరేట్లకు కట్టబెట్ట జూసే ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు సోమవారం రోజు డిమాండ్ చేశారు. జూన్-17, 2025, మంగళవారం రోజు, ధర్నా చౌక్, ఇందిరాపార్క్ వద్ద, హైదరాబాద్ లో ఉదయం 10 గంటలకు శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. జూన్-16, 2025 న సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జి.అనురాధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ సీహెచ్ దశరథ, సిపిఎం వెంకటాద్రి, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డి.స్వరూప, బిఎస్పీ బిర్రు యాకస్వామి, ఇఫ్టూ షేక్ షావలి, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై మల్లేష్, తెలంగాణ జనసమితి భద్రగామి ఆంజినేయులు, రచయిత, కవి ఎస్.కె.మీరా, పికెఎం పరమేష్, పిడిఎం రవిచారి, క్రాంతి వెంకటాచారి, భవన నిర్మాణ కార్మిక సంఘం యాదయ్య తదితర పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు హాజరై సంఘీభావం తెలియజేస్తూ ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రేపు అనగా మంగళవారం రోజు ఇందిరాపార్క్ వద్ద జరిగే మహిధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్, అంబేద్కర్, బాబుజగ్జీవన్ రావు బస్టాండ్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణలో బాగంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2026, మార్చి చివిరికల్లా మావోయిస్టు రహిత భారత్ గా మారుస్తామనే పేరిట కేంద్రంలో నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం అమానవీయ రాజకీయ హత్యలకు పాల్పపడుతున్నదని ఎండగట్టారు. అడవిలో ఉన్న ఆదివాసులను అంతమొందించే కుట్రలో బాగమే మావోయిస్టు అనే నెపంతో ఆపరేషన్ కగార్ పేరిట అటు ఆదివాసులను, మావోయిస్టులను గత 17 నెలల్లో సుమారు 550 మందిని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఇలాంటి అమానుష, చట్టవిరుద్ధమైన హత్యాకాండను ఆపాలని ప్రారంభం నుండి హక్కుల సంఘాలు, బుద్దిజీవులు, మేదావులు సూచించినప్పటికి నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వం శాంతి చర్చలకు సిద్ధపడక పోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. రాజ్యాంగబద్ద హక్కుల పరిరక్షణలో బాగంగా జీవించే హక్కును కాపాడాల్సిన బీజేపీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా బౌతిక దాడులవైపే మొగ్గచూపడాన్ని శోచనీయం అన్నారు. అస్సాం, మిజోరాం, త్రిపుర తదితర ఈశాన్య రాష్ట్రాలతో పాటు కాశ్మీర్ సాయుధలతో అప్పటి పాలకులు జరిపిన చర్చల పక్రియను ఎత్తి చూపారు. ఇటీవలే పహల్గాం ఉగ్రవాదులను ఉసిగొల్పిన పాకిస్థాన్ తో చర్చలు జరిపిన ప్రభుత్వం, సమాజంలో నెలకొన్న ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంఘీక విక్షతలు, ఆసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా మధ్య భారతదేశంలో ఆదివాసుల హక్కులు, అటవీ చట్టాల పరిరక్షణకు పోరాడుతున్న ఈదేశ పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరపక పోవడం భారత రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను, చట్టాలను కాలరాయడమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైన ఆదివాసులను, మావోయిస్టులను మట్టుబెట్టే ఆపరేషన్ కగార్ 'అంతిమ యుద్దాన్ని' వెటంటనే ఆపాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కాల్పులు విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని జరుగుతున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం గురించి వివరించారు. సిపిఐ శంకర్, దర్శనం యాదగిరి, ఎన్.నర్సింహులు, ఎల్లయ్య, కుర్మయ్య, నాని, మల్లిక, న్యూడెమోక్రసీ అరుణ, శివబాబు, యాదయ్య, మాస్ లైన్ లక్ష్మీ బాయ్, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, బిఎస్పీ సుప్రియరెడ్డి, సుజాత తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నారు.

చివరలో పికెఎం పరమేష్, క్రాంతి వెంకటాచారి ఆపరేషన్ కగార్ పై స్వయంగా రచించి, ఆలపించిన విప్లవ గేయాలు ప్రజలను, ఉద్యమ సంస్థలకు చెందిన నేతలను, కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## అనుమతులు లేని పాఠశాలలను మూసి వేయాలి

**-భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్**



**సిరిసిల్ల, ప్రజా స్వేచ్ఛ....**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలు మూసివేయాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ లు రాజన్న సిరిసిల్ల విద్యాధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల ప్రైవేటు పాఠశాల పుట్టుకస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలకు తోక పేర్లు, ఒలంపియాడ్, కాన్సెప్ట్ డిజి ,సీబీఎస్సీ ,టెక్నో వంటి పేర్లను తగిలించుకొని విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు వ్యాపారమే ధ్యేయంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూన్న ఎంఇఓ ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు పుస్తకాలను వేల రూపాయలకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టు ఉండడం బాధాకరమని, వెంటనే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలను అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని డిమాండు చేశారు.లేని పక్షంలో లో అనుమతులు లేని పాఠశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టు తమని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో నాయకులు హరీష్ . రంజిత్,విజయ్ ,తదితరులు పాల్గొన్నారు

## నా ప్రజలకు అండగా ఉంటా.. ప్రజాప్రతినిధిగా నా బాధ్యత ఎమ్మెల్యే



**సత్తుపల్లి, ప్రజా స్వేచ్ఛ...**
సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మానవతా దృక్పథంతో ముందడుగు వేస్తున్నారు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొందిన వారు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగ ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయించి హైదరాబాద్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంల మొత్తం 101 సీఎంఆర్ఎఫ్ చెక్స్ స్వయంగా తీసుకోని పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రొఫెసర్ కేశవరావ్ జాదవ్ కు నివాళులు అర్పించిన తెలంగాణ విద్యావంతుల వేదిక, ప్రజా సంఘాలు



**మిర్యాలగూడ ,ప్రజా స్వేచ్ఛ...**
మిర్యాలగూడ పట్టణంలో ప్రొఫెసర్ కేశవరావ్ జాదవ్ కు జొహార్లు తెలియజేసిన తెలంగాణ విద్యావంతుల వేదిక, ప్రజాసంఘాలు. తెలంగాణ అస్తిత్వాన్ని నలుదిశలా భావజాల వ్యాప్తి చేసిన తొలి, మలిదశ ఉద్యమ కారులు కేశవరావ్ జాదవ్ సార్. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో పీడిత ప్రజల హక్కుల కై గొంతెత్తాడు. గైర్ ముల్కీ ఉద్యమంలో తెలంగాణ కు దక్కాల్సిన ఉద్యోగాల కోసం ప్రొఫెసర్ జయశంకర్ తో కలిసి పోరుబాట పట్టారు. పౌర హక్కుల కోసం పోరాడారు.పాలమూరు జిల్లాలో కరువు కరాళ నృత్యం చేస్తుంటే అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చిన మానవతా వాది. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు నారాయణ రెడ్డి, దేగ వీటి, బీసం రామయ్య,, శర్మన్న, కలిమెల నాగయ్య, భిక్షమయ్య, సుదర్శన్, మనోజ్, గురవయ్య రాజు, హరి, ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

# బిజినెస్

## లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..




దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో తొలిరోజైన సోమవారం లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు ఒకశాతం వరకు లాభాలను నమోదు చేశాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉన్నా మార్కెట్లు రాణించాయి. సెన్సెక్స్ కిత్రం సెషన్‌తో పోలిస్తే 81,034.45 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఇంట్రాడేలో 81,012.31 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,865.82 పాయింట్ల వరకు పెరిగింది. నిఫ్టీ 227.90 పాయింట్లు లేదా 0.92 శాతం పెరిగి 24,946.50 వద్ద ముగిసింది. దాదాపు 1898 షేర్లు లాభపడగా.. 2,026 షేర్లు పతనమయ్యాయి.

నిఫ్టీలో అత్యధికంగా లాభపడ్డ వాటిలో ఎస్‌బీఐ లెఫ్ ఇన్సూరెన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఓఎన్‌జీసీ ఉన్నాయి. అయితే టాటా మోటార్స్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, అదానీ పోర్ట్స్, సన్ ఫార్మా నష్టపోయాయి. ఐటీ, మెటల్, రియాలిటీ, ఆయిల్, గ్యాస్ ఒక్కొక్కటి ఒకశాతం పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.9 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి.


## సరికొత్త రీచార్జ్ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్..!


### రూ.198కే 40 డేస్ వ్యాలిడిటీతో డేటా ప్లాన్..!




ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీ భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ యూజర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా తక్కువ ధరకు సరికొత్త రీచార్జ్ ప్లాన్‌ను పరిచయం చేస్తున్నది. గతంలో ప్రతి ఇంట్లో బీఎస్ఎన్ఎల్ సిమ్ ఉండేది. ఇటీవల కొంతకాలంగా రెండు ప్రైవేటు టెలికాం కంపెనీల హవా కొనసాగుతున్నది. ఆయా కంపెనీలు టారిఫ్ ప్లాన్స్ ధర పెంచుతుండడంతో మళ్లీ యూజర్లు బీఎస్ఎన్ఎల్ వైపు దృష్టి సారిస్తున్నది. దాంతో ప్రభుత్వ రంగ సంస్థ సైతం తక్కువ ధరకు, అధిక వ్యాలిడిటీతో ప్లాన్స్‌ను తీసుకువస్తున్నది. ఈ క్రమంలోనే కొత్తగా చౌక ప్లాన్‌ను తీసుకువచ్చింది. రూ.198కే 40 రోజుల వ్యాలిడిటీ ఉండనున్నది. ఈ బీఎస్ఎన్ఎల్ ప్లాన్లో ప్రతి రోజూ 2జీబీ హైస్పీడ్ డేటా పొందుతారు. అంటే 40 రోజుల పాటు డేటా పొందుతారు. 2జీబీ డేటా ముగిసిన తర్వాత 40కేబీపీఎస్ వేగంతో అపరిమిత డేటా వాడుకోవచ్చు. బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో సమాచారం ఇచ్చింది. ఈ ప్లాన్ డేటా యూజర్లకు మాత్రమే. ఎందుకంటే ఈ ప్లాన్‌లో కాలింగ్ సౌకర్యం అందుబాటులో ఉండదు. ఇదిలా ఉండగా.. బీఎస్ఎన్ఎల్ సాయుధ దళాల ధైర్యసాహసాలను గౌరవించేందుకు ప్రత్యేక రీచార్జ్ ఆఫర్‌ని ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ గౌరవార్థం ఈ ఆఫర్‌ని తీసుకువచ్చింది. ఆ ప్యాక్‌లో ఓ యూజర్ రూ.1,499తో రీచార్జ్ చేస్తే.. మొత్తంలో 2.5శాతం రక్షణశాఖకు విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దాంతో పాటు యూజర్లకు సైతం 2.5శాతం క్యాష్‌బ్యాక్ తిరిగి పొందుతారు. ఈ ఆఫర్ జూన్ 30 వరకు చెల్లుబాటు కానున్నది.

## స్వల్పంగా దిగి వచ్చిన పసిడి, వెండి ధరలు..






భారతీయుల జీవితంలో బంగారం, వెండి లోహాలు కాదు.. అవి కష్ట సమయంలో ఆదుకునే ఆర్థిక భద్రత.. దీంతో పండగలు, పర్వదినాలు, శుభ సందర్భాల్లో ఏ సమయం, ఏ సందర్భంలోనైనా పసిడిని కొనుగోలు చేస్తారు. అందుకనే అంతర్జాతీయంగా ధరలు పెరిగినా.. దేశీయంగా పసిడి ధర ఆల్ టైం హైకి చేరుకున్నా.. బంగారానికి ఉన్న డిమాండ్ ఎప్పుడూ తగ్గదు. అయితే ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. ఎందుకంటే బంగారం ధరలు చుక్కలను తాకుతూ పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వంటి పరిస్థితుల ప్రభావంతో బంగారం ధరలు ఆకాశానికి చేరుకున్నాయి. దీని వల్ల సహజంగానే బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత వారం దేశీయంగా బంగారం ధరలు భారీగా పెరుగుతూ.. లక్షకు పైగా చేరుకున్నాయి. ఇప్పటికే గరిష్ట స్థాయికి పసిడి, వెండి ధరలు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో సోమవారం (జూన్ 14వ తేదీ) ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. గత నాలుగు రోజుల్లో ఏకంగా రూ. 3750 పెరిగిన బంగారం ధర నేడు స్వల్పంగా తగ్గింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం 22 క్యారెట్ల పుత్తడి ధర స్వల్పంగా తగ్గి తులం (10 గ్రాములు) రూ.93,190 వద్ద ఉంది. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర తులం రూ.1,01,670 వద్ద ట్రేడవుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖ పట్నం, పొద్దుటూరు, రాజమండ్రి, వరంగల్ లో కూడా కొనసాగుతున్నాయి.

## వరుస వివాదాల్లో దిగ్గజ స్పిన్నర్..
# ఈసారి బాల్ ట్యాంపరింగ్ ఉచ్చు..!



భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ వరుసగా వివాదాల్లో నిలుస్తున్నాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ 9వ సీజన్‌లో మహిళా అంపైర్‌తో గొడవ పడిన అశ్విన్.. వారం తిరగకుండానే తాజాగా మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. ఈసారి ఈ దిగ్గజ స్పిన్నర్ బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. టీఎస్పీఎల్‌లో దుండిగల్ డ్రాగన్స్()కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అశ్విన్ బంతి స్వరూపాన్ని మర్చేందుకు ప్రయత్నించాడని సైచెమ్ మధురై పాంథర్స్ జట్టు ఫిర్యాదు చేసింది. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో భాగంగా జూన్ 14న సేలంలోని ఎస్‌సీఎఫ్ క్రికెట్ మైదానంలో దుండిగల్, మధురై పాంథర్స్ తలపడ్డాయి. అయితే.. ఈ మ్యాచ్‌లోనే అశ్విన్, అతడి జట్టు సభ్యులు బాల్ టాంపరింగ్‌కు పాల్పడ్డారని మధురై పాంథర్స్ యాజమాన్యం టీఎన్‌పీఎల్ నిర్వాహకులకు లేఖ రాశారు. అందులో ఏముందంటే 'అశ్విన్, అతడి సహచరులు రసాయనాల్లో ముంచిన టవల్లతో బంతిని పదే పదే తుడిచారు. తద్వారా బంతి ఆకారాన్ని మార్చేందుకు ప్రయత్నించారు. అలా చేయడం తప్పని వారించినా కూడా వినకుండా బాల్ ట్యాంపరింగ్‌ను కొనసాగించారు' అని మధురై పాంథర్స్ తమ ఫిర్యాదులో రాసుకొచ్చింది. అయితే.. టీఎన్‌పీఎల్ సీఈవో ప్రసన్న కన్నన్ మాత్రం బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలను కొట్టిపారేయలేదు. అశ్విన్, అతడి జట్టు సభ్యులు ఈ నేరానికి పాల్పడ్డారనడానికి తగిన ఆధారాలను సమర్పించాలని మధురై పాంథర్స్‌ను ఆదేశించింది. 'మధురై పాంథర్స్ యాజమాన్యం బాల్‌ట్యాంపరింగ్‌పై ఫిర్యాదు చేసింది. వాళ్ల లేఖను మేము స్వీకరించాం. అయితే.. ఎవరైనా సరే మ్యాచ్ జరిగిన 24 గంటల్లోనే కంప్లైట్ చేయాల్సి ఉంటుంది. అయినా కూడా మేము ఆ ఫ్రాంచైజీ లెటర్‌ను తీసుకున్నాం. అందుకు తగిన ఆధారాలు చూపించాల్సిందిగా కోరాం. ఒకవేళ వాళ్ల ఆరోపణలు నిజమైతే.. ఒక స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేస్తాం. ఎందుకంటే.. ఎవిడెన్స్ లేకుండా క్రికెటర్లపై నిందలు వేయడం క్షమించరాని నేరం అవుతుంది. మధురై పాంథర్స్ గనుక ఆధారాలను చూపకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం' అని ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## చిక్కుల్లో బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్..
# ట్రావెల్ బ్యాన్ విధించిన కోర్టు..!



బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబుల్ హసన్ వరుసగా చిక్కుల్లో పడుతున్నాడు. ఇప్పటికే చెక్ బౌన్స్ కేసులో అతడిపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. నిరుడు డిసెంబర్ నుంచి జట్టుకు దూరమైన అతడు తాజాగా మరోసారి కష్టాల్లో పడ్డాడు. అతడిపై నమోదైన అవినీతి కేసు ను విచారిస్తున్న ఢాకా కోర్టు సోమవారం ఈ ఆల్‌రౌండర్‌కు పెద్ద షాకిచ్చింది. సదరు కోర్టు షకీబ్‌పై ట్రావెల్ బ్యాన్ విధించింది. అతడితో పాటు మరో 15 మందికి కూడా ఈ నిషేధం వర్తిస్తుందని న్యాయస్థానం తెలిపింది. అవినీతి నిరోధక కమిషన్ దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లను విచారించిన ఢాకా మెట్రోపాలిటన్ సీనియర్ స్పెషల్ జడ్జ్ ఎండీ. జకీర్ హొస్సేన్ సోమవార తీర్పును వెలువరించారు. స్టాక్ మార్కెట్‌లో అక్రమంగా కోట్లాది రూపాయల పెట్టుబడులు పెట్టారు. ఇది స్టాక్ మార్కెట్ నియమావళిని షకీబ్ ఉల్లఘించారు.

# స్పోర్ట్స్

## శిక్షణ శిబిరంలో ఇద్దరికి గాయాలు.. అండర్ -19 స్క్వాడ్‌లో మార్పులు..!



ఇంగ్లండ్ పర్యటనకు ముందే అండర్ -19 స్క్వాడ్‌లోని భారత యువ క్రికెటర్లు గాయపడ్డారు. దాంతో, 16మందితో కూడిన స్క్వాడ్‌లో మార్పులు చేశారు సెలెక్టర్లు. ఇంగ్లండ్ టూర్ సన్నద్ధతలో భాగంగా బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహిస్తున్న హై- పర్మార్మెన్స్ క్యాంప్‌లో ఆదిత్య రానా , ఖిలాన్ పటేల్ గాయాలబారిన పడ్డారు. వీపు భాగంలో స్ట్రెస్ ఫ్రాక్చర్‌తో ఆదిత్య ఇబ్బందిపడగా.. ఖిలాన్ కుడి కాలి నొప్పితో బాధ పడుతున్నాడు. దాంతో, ఈ ఇద్దరి స్థానంలో ది. దీపేశ్, నమన్ పుష్పక్‌లను జూనియర్ క్రికెట్ కమిటీ ఎంపిక చేసింది. ఇంగ్లండ్ గడ్డపై భారత కుర్రాళ్లు 50 ఓవర్ల వామప్ మ్యాచ్, నాలుగు మ్యాచ్‌ల యూత్ వన్డే కప్ సిరీస్, రెండు మల్టీ డే మ్యాచ్‌లు ఆడనున్నారు. జూన్ - జూలై.. అంటే దాదాపు నెలన్నర రోజుల పైనే భారత అండర్ -19 జట్టు ఇంగ్లండ్‌లో ఉండనుంది. ఐపీఎల్ 18వ సీజన్‌లో మెరుపు బ్యాటింగ్‌తో అలరించిన మాత్రే భారత అండర్ -19 బృందానికి సారథ్యం వహించనున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసి.. రికార్డు సెంచరీ (35 బంతుల్లోనే)తో ఆశ్చర్యపరిచిన వైభవ్ సూర్యవంశీ ఈ సిరీస్‌లో కీలకం కానున్నాడు.

**అండర్ -19 స్క్వాడ్ :** ఆయుశ్ మాత్రే(కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్‌సింగ్ చవ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు(వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), హర్వన్ష్ సింగ్(వికెట్ కీపర్), ఆర్.ఎస్. అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, అన్మోల్‌జిత్ సింగ్. డి.దీపేశ్, నమన్ పుష్పక్.

జూన్ 2025

www.prajaswecha.com
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA



# కన్నప్ప హీరోయిన్ అందాలతో అదరగొట్టేసిందిగా..!

టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది.ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి.శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు.సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.




# డైరెక్ట్‌గా ఓటీటీలోకి ఉప్పు కప్పురంబు.. స్ట్రీమింగ్ డేట్ ఎప్పుడంటే..!

మహానటి సినిమాతో దేశ వ్యాప్తంగా క్రేజ్ తెచ్చుకున్న కీర్తి సురేష్ ఇప్పుడు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ చిత్రాలలో నటిస్తూ అలరిస్తుంది. తాజాగా ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాధిక లావు నిర్మించిన ఉప్పు కప్పురంబు చిత్రంలో కీర్తి సురేష్ నటిస్తుండగా, ఈ చిత్రానికి అని. ఐ.వి. శశి దర్శకత్వం వహించారు. ఇందులో కీర్తి సురేష్ తో పాటు సుహాస్, బాబు మోహన్, శత్రు మరియు తళ్లూరి రామేశ్వరి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ మూవీ జూలై 4 నుండి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కాబోతోంది.కీర్తి సురేష్, సుహాస్, బాబు మోహన్, శత్రు, మరియు తాళ్లూరి రామేశ్వరి వంటి అద్భుతమైన తారాగణం నటించిన ఈ చిత్రాన్ని తెలుగులో తమిళం, హిందీ, మలయాళం మరియు కన్నడ భాషలలో డబ్‌లతో ప్రసారం చేయనున్నారు. చమత్కారం, హాస్యం తో నిండిన ఉప్పు కప్పురంబు ఒక సామాజిక సమస్యపై తేలికపాటి దృక్పథాన్ని ప్రదర్శిస్తుంది. 1990 నాటి కథాంశంతో 'ఉప్పుకప్పురంబు' సినిమా రూపుదిద్దుకుంది. దక్షిణ భారతదేశంలోని లోతట్టు ప్రాంత మైన చిట్టి జయపురం అనే కల్పిత గ్రామంలో ఈ కథ సాగుతుంది. తెలుగులో రూపుదిద్దుకున్న ఈ సినిమాను తమిళం, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లోనూ డబ్ చేసి ప్రైమ్ వీడియలో స్ట్రీమింగ్ చేయబోతున్నారు. 'ఉప్పు కప్పురంబు'లో దర్శకుడు ఓ సామాజిక సమస్యను ప్రధానాంశంగా తీసుకొని తీర్చిదిద్దినట్టు తెలుస్తుంది. అయితే అందరూ మెచ్చే విధంగా, ఆమోదయోగ్యంగా దీనిని తీర్చిదిద్దినట్టు తెలుస్తుంది. ఉప్పు కప్పురంబు అనేది ఆలోచింపజేసే, ఆహ్లాదకరమైన, విచిత్రమైన వ్యంగ్య రూప చిత్రం. ఇది ప్రామాణికమైన గ్రామీణ వాతావరణ సారాన్ని తెలియజేస్తుంది. అదే సమయంలో ఒక అసాధారణమైన ఇతివృత్తాన్ని తెరపైకి తెస్తుంది. ఎల్లనార్ ఫిల్మ్స్‌తో కలిసి పనిచేయడం, కీర్తి సురేష్, సుహాస్ వంటి ప్రతిభావంతులైన తారాగణంతో ఈ సినిమాను నిర్మించడం ఆనందంగా ఉంది అని దర్శకుడు ఐ.వి. శశి చెప్పారు




# డార్లింగ్ సరసన భాగ్యశ్రీ..

## ఏంటి ఆ పాన్ ఇండియా మూవీ.?

రవితేజ హీరోగా వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాతో హీరోయిన్?గా టాలీవుడ్ అరంగ్రటం చేసింది సొగసరి భామ భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా డిజాస్టర్ అయినప్పటికీ.. తన అందం, సొగసు చూపి తెలుగు కుర్రాళ్ల క్రాష్ లిస్ట్?లో చేరిపోయింది ఈ బ్యూటీ.దింతో ఈ ముద్దుగుమ్మకి తెలుగులో వరుస అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం వాటిలో ఒకటి విజయ్ దేవరకొండకి జోడిగా నటించిన కింగ్?డమ్ మూవీ షూటింగ్ కంప్లైట్ అయింది. ఇది ఈ ఏడాది జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.అలాగే దుల్కర్ సల్మాన్ సరసన కాంత అనే పీరియడ్ డ్రామా సినిమా చేస్తుంది ఈ బ్యూటీ. సెల్వమణి సెల్వరాజ్ ఈ చిత్రానికి దర్శకుడు. రానా దగ్గుబాటి, ప్రశాంత్ పొట్లూరి, జోన్ వర్గీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రమిది.వీటితో పాటు రామ్ పోతినేని హీరోగా తెరకెక్కుతున్న ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాలో కథానాయికగా నటిస్తుంది భాగ్యశ్రీ. బయోపిక్ అఫ్ ఫ్యాన్ అనే ట్యాగ్?లైన్?తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేమ్ దర్శకుడు పి. మహేష్ బాబు.చేతిలో ఉన్న ఈ మూడు సినిమా కంప్లీట్ అవ్వకముందే ప్రభాస్ సరసన ఓ సినిమాలో హీరోయిన్?గా సెలెక్ట్ అయింది అనే వార్త సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. అయితే ఆది ఏ సినిమా అన్నది క్లారిటీ లేదు. ఇది నిజమైతే భాగ్యశ్రీ స్టార్ అయిపోవడం పక్క. చూడాలిక టాలీవుడ్?లో ఈమె జర్నీ ఎలా సాగనుందో.



# ప్రభాస్ ది రాజా సాబ్ టీజర్ విడుదల..

## ఫ్యాన్స్‌కి పూనకాలే..

రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట..

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492